## క్లుప్తంగా

### రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ



వినతిపత్రం అందజేస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యే

ఆదిలాబాద్: కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ శుక్రవారం రాత్రి ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిశారు. సర్వే పూర్తయిన ఆదిలాబాద్–ఆర్మూర్ రైల్వేలైన్ ప్రాజెక్ట్‌ను మంజూరు చేయాలన్నారు. అదే విధంగా ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలోని బాసర, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ రోడ్ స్టేషన్లలో మరిన్ని రైలు సర్వీసులను ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు ఉన్నారు.

### భగీరథ నీరు సరఫరా



నీటిని సరఫరా చేస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

ఇచ్చోడ: 'తాగునీటికి తండ్లాట' అనే శీర్షికన సాక్షిలో శనివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం ఎంపీడీవో లక్ష్మణ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వాటర్ ట్యాంక్‌కు సరఫరా అయ్యే పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి మిషన్ భగీరథ నీటిని ట్యాంక్‌లోకి ఎక్కించి మంచి నీటిని సరఫరాను పునరుద్ధరించారు.

### ఘనంగా సామ్రాట్ అశోక్ జయంతి



నివాళులర్పిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని స్థానిక అంబేడ్కర్ భవనంలో బాబాసాహెబ్ అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సామ్రాట్ అశోక్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సోన్‌కాంబ్లే మనోహర్, కామ్‌రాజ్ వాగ్మారే, మస్కే రాజువర్ధన్, దిలీప్ మోరే, సత్యానంద్, దత్త పాల్గొన్నారు.


### పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకోవాలి

తలమడుగు: కృషి, పట్టుదలతో యువత అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని పూలాజీ బాబా ధ్యాన కమిటీ అధ్యక్షుడు, కాటిపెళ్లి సురేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్ అన్నారు. శనివారం తలమడుగు గ్రామానికి చెందిన కె.దినేష్‌రెడ్డి బ్యాంకులో ఉద్యోగం సాధించడంతో ఆయనను పూలాజీ బాబా ధ్యాన కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, కాటిపల్లి సునీత రెడ్డి, కాటిపల్లి రాధమ్మ, అనిత రెడ్డి, రవితరెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని వినతి

కైలాస్‌నగర్: ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆదిలాబాద్ పట్టణంలోని సర్వే నెంబర్ 170లో ఇంటి స్థలాలు కలిగినటువంటి పేదలు కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలిసి వినతిపత్రం అందజేశారు. అక్కడ నివాసం ఉండేందుకు వీలుగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ కనెక్షన్లను అందించాలన్నారు. నీటి సరఫరా వసతితో పాటు పారిశుద్ధ్యం, రోడ్డు వంటి సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లుగా వారు వెల్లడించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో రొడ్డ సాగర్, లక్ష్మి, చిన్నమ్మ, పోసాని, శివక్క, గంగమ్మ తదితరులు ఉన్నారు.

### శబరి మాతను దర్శించుకున్న బలరాం జాదవ్



తాడ్వాయి ఆశ్రమంలో బలరాం జాదవ్

నేరడిగొండ: కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఆశ్రమంలో సద్గురు శబరిమాతను తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శబరి మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులతో పలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి



నేరడిగొండ: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



బజార్‌హత్నూర్‌లో..



బోథ్: నినాదాలు చేస్తున్న సిబ్బంది



కైలాస్‌నగర్: నివాళులర్పిస్తున్న డీఆర్‌డీవో, ఉద్యోగులు

జిల్లా వ్యాప్తంగా జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. నేరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఇంద్రవెల్లి: నివాళులర్పిస్తున్న అధికారులు



తలమడుగు: పూలమాల వేస్తున్న నాయకులు



తాంసి: నివాళులర్పిస్తున్న అధికారులు



కైలాస్‌నగర్: ఉద్యోగులతో కలిసి నివాళులర్పిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి



ఇచ్చోడలో..



నార్నూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



సిరికొండ: తహసీల్దార్ కార్యాలయంలో..

# ఎండిపోయిన 'చిక్‌మాన్'



పూడికతో నిండిపోయిన చిక్‌మాన్ జలాశయం

- జలాశయంలో నిండిన పూడిక
- ఆయకట్టుకు అందని సాగునీరు
- ఆందోళనలో రైతులు

సిరికొండ: ఇప్పుడిప్పుడు సిరికొండ ప్రాంతవాసులు యాసంగిలో పంటలు పండిస్తున్నారు. మండల వ్యాప్తంగా పంటలు పండించేందుకు పరోక్షంగా గానీ పత్యేక్షంగా గాని ఉన్న ఏకైక నీటి వనరు చిక్‌మాన్ జలాశయం. అలాంటి చిక్‌మాన్ జలశయం ఇప్పుడు మట్టితో కురుకుపోయింది. కనీసం నీటి నిల్వ లేకుండా పోయింది. దీంతో రైతులు తమ వేసిన పంటను కాపాడుకునేందుకు అరిగోసలు పడుతున్నారు.

**ఎండిన చిక్‌మాన్..**

గత ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మండలంలోని రాంపూర్ శివారంలో చిక్‌మాన్ వాగుపై సాగునీటి కోసం జలాశయం నిర్మించారు. దీంతో అప్పటి నుంచి ఎంతో కొంత వరదనీరు వరదనీరు నిల్వ ఉండడంతో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. ఈ జలాశయంతో మండలంలో కొంత మేరకు భూగర్భజలం పెరిగింది. ప్రతీ ఏడాదిలాగే ఈ ఏడాది కూడా చిక్‌మాన్ జలాశయంపై ఆధారపడి రబీ పంటలు సాగు చేశారు. జలాశయంలో మట్టి పేరుకుపోవడంతో నీటి నిల్వ తగ్గింది. దీంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

**ఎత్తు పెంచి.. పూడిక తీస్తే..**

చిక్‌మాన్ జలాశయం 160 కేఎంసీల కేపాసిటీతో నిర్మించారు. జలశయం కింద సుమారు రెండు వేల ఎకరాల విస్తీర్ణం సాగు అవుతుంది. జలాశయంకు కేవలం ఒక్క కాలువ ద్వారానే కొంది మంది రైతులకు మాత్రమే సాగునీరు అందుతుంది. జలాశయం ఎత్తు పెంచి, పూడిక తీస్తే అనేక మంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

**కాలువ పనులు ప్రారంభించాలి**

జలాశయం ఎత్తు పెంచి గెట్టు పెట్టాలి. వెంటనే ఎడమ కాలువ పనులు ప్రారంభించాలి. అప్పుడే ఆయకట్టు రైతులందరికీ సాగునీరు అందుతుంది. అలాగే జలాశయంలోని పూడిక తీసి, రైతులకు మేలు చేయాలి.

– రుద్రారపు మల్లేశ్, రైతు

**మట్టి పూడిక తీయాలి**



జలాతశయం మట్టితో నిండిపోయింది. సాగునీరు లేక పంటలను కాపాడుకోవడంతో కోసం ఎంతో కష్టపడాల్సి వస్తుంది. రైతులకు మేలు జరగాలంటే ప్రభుత్వం పూడిక మట్టిని తీయాలి. దీంతో రైతులకు యాసంగిలో కూడా సాగునీరు అందుతుంది.

– సూర్యవంశీ తుకారం, రాంపూర్

# క్రీడలతో స్నేహభావం

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని వడూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన వడూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్–3 ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా యువకులు, క్రీడాకారులకు జెర్సీలు అందజేశారు. యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రీడాకారులకు టీషర్టులు అందజేసేందుకు ముందుకు వచ్చిన పాల రాజేశ్వర్, ఆదుముల్ల రాములు, అలూరి నవీన్, ద్యావంత్ సుమన్, పాల సుధీర్ కుమార్, ఆడెపు శ్రీకాంత్‌లను అభినందించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం**

వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని వడూర్‌లో శనివారం పర్యటించారు. బీఆర్ఎస్ యువ నాయకుడు శ్రీకాంత్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.

### చాయ్ తాగి.. సమస్యలు అడిగి



బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిత్యం ప్రజల మధ్యే ఉంటున్నారు. శనివారం సాయంత్రం తాంసి, తలమడుగు పర్యటనను ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఇచ్చోడ మండల కేంద్రంలోని నిర్మల్ బైపాస్‌లో ఉన్న చాయ్ హోటల్ వద్ద ఆగారు. చాయ్ తాగుతూ.. ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ.. సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

– ఇచ్చోడ

# యువత సైన్యంలో చేరాలి



ఉద్యోగాలు పొందిన యువకులతో ఎమ్మెల్యే శంకర్

ఆదిలాబాద్: యువత సైన్యంలో చేరడానికి ముందుకు రావాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. ఇటీవల అగ్నివీర్‌కు ఎంపికైన ఏడుగురు యువకులను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అగ్నివీర్ పథకం ద్వారా అధికసంఖ్యలో యువతను సైన్యంలో చేర్చేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా నుంచి ఏడుగురు ఆర్మీలో ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమని చెప్పారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది సైన్యంలో చేరాలని పిలుపునిచ్చారు. అగ్నివీర్‌కు ఎంపికైనవారిలో డీ సిద్ధార్థ, క్రాంతి, అభి, ప్రవీణ్, సిద్దేశ్వర్, రామేశ్వర్, నితిన్ ఉన్నారు. కార్యక్రమంలో ఎంజేపీ మాజీ ప్రిన్సిపాల్ గంగాధర్, అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్, వీజీఎస్ రాకేశ్, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ వీజీఎస్ జోయ్, పీడీలు సందీప్, రాహుల్ అగార్కర్, లక్ష్మణ్ తదితరులున్నారు.

### నేడు ఎమ్మెల్యే రాక

ఇచ్చోడ: మండలంలోని పట్వారిగూడకు బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ఆదివారం వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు పట్వారిగూడలోని రా మాలయంలో నిర్వహించనున్న సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



పాల్గొన్న డీఈవో శ్రీనివాస్ రెడ్డి

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని తంతోలి ఎంపీయూపీఎస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన ఆకట్టుకుంది. కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే



గిరిజనులతో కలిసి భోజనం చేస్తున్న నాయకులు

తలమడుగు: దేశంలో పేద ప్రజలకు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఖప్పర్ దేవి పరిధిలోని ఇందిరానగర్‌లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో బాబన్న, మాజీ ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, వెంకన్న యాదవ్, చెన్నాల సాయి కుమార్, లోక ప్రవీణ్ రెడ్డి, జయరాం పాల్గొన్నారు.

### తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్: విశ్వావసునామ సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ కోలిపురా వేములవాడ బద్ది పోచమ్మ ఆలయంలో తెలుగు క్యాలెండర్‌ను శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠాధిపతి శ్రీశ్రీశ్రీ యోగానంద సరస్వతి స్వామి శనివారం ఆవిష్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ అనేది వృద్ధిలోకి రావాలన్నారు. ప్రతీ ఇంటిలో ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ జరగాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, సామాజికవేత్త ముడుపు మౌనిష్ రెడ్డి, బోండ్ల నారాయణ, బండారి సంతోష్, రాజేశ్వర్ నెమ్మాని, గాదరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### పరామర్శ

ఆదిలాబాద్‌రూరల్: కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మకి ఆనంద్ రావ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి శనివారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని కేబీ కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మావల మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నాగరాజు, రంజిత్, నవీన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి ఉన్నారు.

### నీటి సరఫరాలో నిర్లక్ష్యం చేయొద్దు



తాగునీటి బావిని పరిశీలిస్తున్న ఎంపీడీవో

నార్నూర్: నీటి సరఫరాలో నిర్లక్ష్యం చేయవద్దని ఎంపీడీవో జవహర్‌లాల్ అన్నారు. శనివారం మండలంలోని జామ్డా గ్రామ పంచాయతీ పరిధిలోని పూసిగూడలో పర్యటించారు. తాగునీటి బావి, చేతి పంపులను పరిశీలించారు. ఎండ అధికంగా ఉండడంతో గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటాయన్నారు. మండల కేంద్రంలోని విజయ్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్‌కు రెండు రోజుల్లో పైపులైన్ కలెక్షన్ ఇచ్చి నీటి సరఫరా చేస్తామన్నారు. ఎక్కడ నీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సూపరింటిండెంట్ గంగాసింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసమే పాదయాత్ర



మాట్లాడుతున్న ఆడే గజేందర్

ఇచ్చోడ: మండలంలోని జామిడిలో శనివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడే గజేందర్ మాట్లాడారు. దేశంలో నియంత పాలన కొనసాగుతుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కుంర సత్యవతి కోటేశ్, కొళ్లం నారాయణ్‌రెడ్డి, ముస్తాఫా, కొత్తురు లక్ష్మణ్, ఆసిఫ్‌ఖాన్, చోలే ప్రభాకర్, ప్రవీణ్‌రెడి పాల్గొన్నారు.

**భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి**

నేరడిగొండ: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. శనివారం మండలంలోని యాపల్‌గూడ నుంచి ఇస్రుగూడ వరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడే వసంత్‌రావు ఆధ్వర్యంలో శనివారం పాదయాత్రగా వెళ్లారు. జై బాపూజీ.. జైభీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బీఆర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అందరం కలిసి పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆడే వసంత్‌రావు, తిత్రే నారాయణ సింగ్, అర్క యాదవ్, భీంరావు పటేల్, సీతారాం, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, మురళి పాల్గొన్నారు.

# సీతారాముల పల్లకి ఊరేగింపు



పల్లకిని ఊరేగిస్తున్న భక్తులు

ఇచ్చోడ: మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా శనివారం సీతారాముల విగ్రహలతో కూడిన పల్లకిని భక్తులు ఘనంగా ఊరేగించారు. బొడగుట్ట వద్ద ఉన్న సీతారాముల ఆలయం నుంచి ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పల్లకి మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. భక్తి పాటలకు హనుమాన్ భక్తులు నృత్యం చేశారు. కార్యక్రమంలో బోరిగామ, కామగిరి గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.